క్లుప్తంగా

మాజీ ఎమ్మెల్యేకు వినతి

రాజోళి: మండల కేంద్రంలో జూనియర్ కాలేజీ ఏర్పాటుకు సహకరించాలని కళాశాల సాధన సమితి సభ్యులు మాజీ ఎమ్మెల్యే చల్లా వెంకట్రామి రెడ్డికి వినతి పత్రం అందచేశారు. మంగళవారం కర్నూల్‌లోని చల్లా నివాసంలో సమితి సభ్యులు కలిసి కాలేజీ ఆవశ్యకతను వివరించారు. కార్యక్రమంలో సాధన సమితి కన్వీనర్ ఈశ్వరయ్య, గౌడ సంఘం మండల అధ్యక్షుడు జయన్న గౌడ్, నాగరాజు, వెంకటేష్, శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చల్లాను కలిసిన నాయకులు

ఎర్రవల్లిచౌరస్తా: ఇటిక్యాల మండలానికి చెందిన ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు మంగళవారం జెడ్పీటీసీ హనుమంత్‌రెడ్డి, ఎంపీపీ స్నేహా శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 40 వాహనాలలో ఇటిక్యాల మండలం నుంచి కర్నూలుకు తరలివెళ్లారు. కర్నూలులోని మాజీ ఎమ్మెల్యే నివాసంలో చల్లాను నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ రంగా రెడ్డి, నాయకులు రాందేవ్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, సుధాకర్ రెడ్డి, నర్సింహారెడ్డి, తిరుపతిరెడ్డి ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

వంటపాత్రల వితరణ



అయిజ: పట్టణ సమీపంలోని మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర శివరామాలయంలో మండలంలోని సింధనూరు, కుటుకనూరు గ్రామాలకు చెందిన విశ్వబ్రాహ్మణులు రూ.60 వేల విలువ చేసే వంటపాత్రలను ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సర్వేశ్వరాచారి, రవి, రాము, వీరేష్, కాళిదాసు, ఆలయ పూజారి కిశోర్, దాతలు బ్రహ్మయ్య, మహదేవ్, చందు, రఘువేంద్ర తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి



మల్దకల్: బీజేపీ బలోపేతానికి కృషి చేయాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు గడ్డంకృష్ణారెడ్డి కార్యకర్తలకు సూచించారు. మంగళవారం మండలంలోని దాసరపల్లి, విఠలాపురం గ్రామాల్లో బీజేపీ కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి మాట్లాడారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమయ్యారని ఆరోపించారు. అనంతరం ఆయా గ్రామాలలో బూత్ కమిటీలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రాజశేఖర్‌రెడ్డి, గోవిందు, తిమ్మప్ప, వెంకటేశ్వర్‌రెడ్డి, నాగరాజు, వెంకటేష్, లవన్న, గోపాల్, దర్శెల్లి, గోపాల్‌రెడ్డి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయగౌడ్ నియామకంపై హర్షం



గట్టు: తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్‌గా డాక్టర్ ఆంజనేయగౌడ్ నియామకంపై మంగళవారం తప్పెట్లమొర్సు జైనడిగడ్డ రంగస్వామిగౌడు, మోహన్‌గౌడులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంగళవారం సీఎం కేసీఆర్ చిత్ర పటానికి జై నడిగడ్డ యువత సభ్యులు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో పుల్లన్న, దేవన్న, రాజశేఖర్, వీరేంద్రచారి, సీతారాంశెట్టి, వీరేష్, చంద్రశేఖర్, నాగేంద్రగౌడు, వెంకటేష్, కొండన్న తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

గద్వాల రూరల్: మండలంలోని కొండాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ చెందిన మునెన్న మంగళవారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. అదేవిధంగా అనారోగ్యంతో బాధపడుతున్న గద్వాల మండలం కొండపల్లి గ్రామానికి చెందిన సత్యమ్మకు మెరుగైన వైద్యం నిమిత్తం రూ.3లక్షల ఎల్‌వోసీ చెక్కును ఆయన అందజేశారు. క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ అధికారులు, గౌడసంఘం నాయకులు, రైస్‌మిల్లు అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యేను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రతాప్‌గౌడ్, పార్టీ నాయకులు గోపాల్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, లక్ష్మీకాంత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం

గద్వాల క్రైం: మండలంలోని జంగమ్‌పల్లికి చెందిన జనార్దన్ మూడు రోజులుగా కనబడడం లేదని కుటుంబీకులు మంగళవారం తెలిపారు. బంధువులు, స్నేహితుల వద్ద వాకబు చేసినా ఎలాంటి ఫలితం లేకపోయింది. దీంతో భార్య పద్మ ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఆనంద్ తెలిపారు.

లక్ష్యానికి అనుగుణంగా..

- సిద్ధమవుతున్న నర్సరీలు
- మట్టిడంపు ప్రక్రియ ప్రారంభం



పాతపాలెంలో పనులను పరిశీలిస్తున్న అధికారులు



గంగన్‌పల్లి నర్సరీలో కవర్లకు మట్టి నింపుతున్న కూలీలు

కేటీదొడ్డి: అడవుల శాతం, పచ్చదనం పెంపొందించేందుకు ప్రభుత్వం హరితహారం కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా పల్లెల్లో నర్సరీలను ఏర్పాటు చేసింది. అవసరమైన మొక్కల పెంపకానికి అన్ని చర్యలు తీసుకుంది. మొక్కలు వాడిపోకుండా అధికారులు, నిర్వాహకులు ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. నర్సరీలలో పనులను వేగవంతం చేశారు. ఈ ఏడాది వర్షాకాలంలో నిర్వహించే హరితహారం కార్యక్రమానికి సర్వం సిద్ధం చేస్తున్నారు. మొక్కలు పెంపునకు కవర్లలో మట్టిని నింపే ప్రక్రియ కొనసాగుతోంది. మండలంలోని వివిధ గ్రామాల్లో నర్సరీలు సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే మండలంలోని 23 గ్రామ పంచాయతీల్లో 23 నర్సరీలు ఏర్పాటు చేశారు.

టార్గెట్ 2.30 లక్షల మొక్కలు

ఒక్కో పంచాయతీ నర్సరీలో పది వేల మొక్కలు పెంచాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేశారు. మండల వ్యాప్తంగా 2.30 లక్షల వేల మొక్కలు పెంచాలని నిర్ణయించింది. కొన్ని మొక్కలు చనిపోయే అవకాశం ఉన్నందున వెయ్యి మొక్కలు అదనంగా పెంచాలని టార్గెట్‌గా పెట్టుకున్నారు.

పండ్లు, పూల మొక్కలకే ప్రాధాన్యం

నర్సరీలలో పండ్లు, పూల మొక్కలకే ప్రాధాన్యత ఇస్తున్నారు. అధికారులు సైతం వాటిని నర్సరీలో పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నారు. వీటితో పాటు నీడనిచ్చే, అలంకరణ మొక్కలు, రైతులకు ఆర్థికంగా లాభం చేకూర్చే టేకు మొక్కలు కూడా పెంచేందుకు ఆసక్తి చూపుతున్నారు. గులాబీ, టికోమా, టేకు, జామ, ఉసిరి, సీతాఫలం, గన్నేరు, నిద్రగన్నేరు, బూరుగు మొక్కలు అధికారులు ప్రాధాన్యం కల్పిస్తున్నారు.

కూలీలకు ఉపాధి

ఉపాధి హామీ పథకంలో ఏర్పాటు చేసే నర్సరీలో చేపట్టే మొక్కల పెంపకం పనులతో కూలీలకు ఉపాధి దొరుకుతోంది. ఒక్కో పంచాయతీకి 30 మంది కూలీలకు నెల రోజుల పాటు పని దొరుకుతుందని అధికారులు తెలిపారు. నర్సరీల ప్రదేశాలను చదును చేసి మట్టిని చేర్చారు. మట్టి, ఎరువులను కలిపిన మిశ్రమాన్ని ప్లాస్టిక్ సంచు (కవర్లల్లో) నింపే పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

పనులు ప్రారంభించాం



ప్రతి పంచాయతీకి 10 వేల మొక్కలు చొప్పున మండలంలోని 2.30 లక్షల మొక్కలు నాటాలని నిర్ణయించాం. ప్రణాళికకు అనుగుణంగా అన్ని నర్సరీల్లో పనులు ప్రారంభించాం. త్వరలో కూలీలతో మట్టిని కవర్లలో నింపుతాం. ఎప్పటికప్పుడు పనులు పర్యవేక్షిస్తున్నాం. నర్సరీ నిర్వాహకులకు సలహాలు, సూచనలు ఇస్తున్నాం.

– కుమార్, ఏపీఓ, కేటీదొడ్డి

డిమాండ్ ఉన్న పంటలే సాగు



మాట్లాడుతున్న ఏడీఏ సక్రియనాయక్

ఎర్రవల్లిచౌరస్తా: మార్కెట్‌లో అధిక డిమాండ్ ఉన్న పంటలనే రైతులు సాగు చేయాలని ఏడీఏ సక్రియ నాయక్ అన్నారు. మంగళవారం ఇటిక్యాల మండలంలోని సాతర్ల రైతు వేదికలో సీఎస్ఏ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రైతు ఉత్పత్తి సంఘాలను ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా అలంపూర్ వ్యవసాయ సహాయ సంచాలకులు సక్రియ నాయక్ హాజరై ఆయా పంటల వారీగా సంఘాలను ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. 300 మంది రైతులు కలిసి సంఘంగా ఏర్పడితే ఈక్విటీ గ్రాండ్ పథకం సంఘానికి కూడా రూ.15లక్షల వరకు కేంద్రం నుంచి రుణం అందుతుందన్నారు. కార్యక్రమంలో సీఎస్ఏ సంస్థ సిబ్బంది రమేష్, పవన్, ఉపేంద్ర, ఏఈఓ జయ్యన్న, సర్పంచ్ జయచంద్రారెడ్డి, రాంరెడ్డి, నర్సిములు, రైతులు తదితరులు ఉన్నారు.

వ్యక్తిపై దాడి.. కేసు నమోదు

గద్వాల క్రైం: పాత కక్షలతో వ్యక్తిపై దాడి చేసిన సంఘటనలో ఒకరిపై కేసు నమోదయ్యింది. పట్టణ రెండవ ఎస్ఐ అబ్దుల్‌షుకుర్ తెలిపిన వివరాల ప్రకారం పిల్లిగుండ్ల కాలనీకి చెందిన చారి, నాగరాజు, శివలు అదే కాలనీకి చెందిన వెంకటేష్‌కు కొన్ని రోజులుగా పాత కక్షలు ఉన్నాయి. సోమవారం రాత్రి అయిజ రోడ్డు మార్గంలో వెంకటేష్ వెళ్తుండగా ముగ్గురు వ్యక్తులు గమనించి దాడి చేశారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

విత్తన పత్తికి రీ శాంపిల్ నిర్వహించాలి



ఏఈఓకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కేటీదొడ్డి: విత్తనపత్తికి రీ శాంపిల్ నిర్వహించాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు అంజి కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏఈఓ ప్రీతిసుధకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2020–22 సంవత్సరానికి సంబంధించిన ఫెయిల్ అయిన విత్తనపత్తికి రీ శాంపిల్ చేయాలన్నారు. కంపెనీలు నేరుగా రైతులకు ఇవ్వకుండా మధ్యవర్తులు మోసాలకు పాల్పడుతున్నారని వివరించారు. కార్యక్రమంలో భీమన్నగౌడ్, రాము, దస్తగిరి, ఎల్లేష్, ఉపేంద్ర, దేవేంద్ర, రాము, ఏసు, తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



అయిజ: పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఇన్‌చార్జ్ ఎంఈఓ నరసింహ పీఆర్‌టీయూ టీఎస్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పచ్చర్ల తిమ్మారెడ్డి, మండల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శేషఫణి శర్మ, నరసింహులు, కర్రెప్ప, మండల అధ్యక్షుడు రవి, నాగరాజు, సర్వేశ్వరాచారి, బసన్న, గజరాజు, లక్ష్మిరెడ్డి, శివశంకర్‌రెడ్డి, తిమ్మప్ప, రాజేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోటీ పరీక్షలతోనే విద్యార్థుల్లో సృజనాత్మకత



మదనాపురంలో బహుమతి అందుకుంటున్న విద్యార్థి శిరీష

ఆత్మకూర్: పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం మండల స్థాయి సాంఘీక శాస్త్రం ప్రతిభా పరీక్షలను నిర్వహించారు. రాష్ట్ర సాంఘీక శాస్త్ర ఫోరం ఆధ్వర్యంలో ప్రతి ఏడాది విద్యార్థులకు ప్రతిభ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎం విష్ణువర్ధన్‌రెడ్డి, అధ్యాపకులు శ్రీనివాసులు, విజయలక్ష్మి, శ్రీనివాస్, శ్వేత, అనిత పాల్గొన్నారు.

మదనాపురం: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో సాంఘీకశాస్త్రం ఫోరం ఆధ్వర్యంలో పోటీ పరీక్ష నిర్వహించారు. మండలంలోని వివిధ ఉన్నత పాఠశాలల నుంచి స్కూల్‌కు ముగ్గురు చొప్పున విద్యార్థులు హాజరై, పోటీ పరీక్షలో పాల్గొన్నారు. ఈ పోటీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అజ్జకొల్లులో పదో తరగతి విద్యార్థిని శిరీష మొదటి స్థానం సాధించింది. పోటీలో గెలుపొందిన వారికి హెచ్‌ఎం నిర్మలాదేవి బహుమతి ప్రదానం చేశారు.

డ్రెయినేజీ పనులకు భూమిపూజ

పెబ్బేరు రూరల్ (శ్రీరంగాపురం): మండలంలోని తాటిపాములలో పంచాయతీ నిధులతో 3, 4, 9, 10 వార్డుల్లో మంగళవారం సర్పంచ్ సత్యంయాదవ్, ఎంపీటీసీ పార్వతమ్మ, ఉప సర్పంచ్ కురుమన్నతో కలిసి డ్రెయినేజీ నిర్మాణ పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో జానకీరాములు, ఆడెం రాములు, మన్నెమ్మ తదితరులు పాల్గొన్నారు.

సావిత్రీబాయి జీవితం ఆదర్శం



వడ్డేపల్లి కేజీబీవీలో సావిత్రీబాయి జయంతి వేడుకల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు



కలుగోట్ల కస్తూర్బా పాఠశాలలో..



అలంపూర్ మున్సిపల్ కార్యాలయంలో ..



ధరూరులో నివాళులర్పిస్తున్న నాయకులు

అయిజ: మండలంలోని బీజేపీ కార్యాలయంలో సావిత్రిబాయిపూలే 192 జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా, రచయిత్రిగా సావిత్రీబాయి సేవలు అందించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉండవెల్లి: మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు కేవీపీఎస్, సీఐటీయూ నాయకులు, కలుగోట్లలోని కస్తూర్బా పాఠశాలలో సావిత్రీబాయి జయంతి వేడుకలు జరుపుకున్నారు.

ధరూరు: మండల కేంద్రంలోని నడిగడ్డ హక్కుల పోరాట సమితి కార్యాలయం, రేవులపల్లి హైస్కూల్, మన్నాపురం యూపీఎస్ పాఠశాలలో దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయికి పూలమాల వేసి నివాళులర్పించారు.

శాంతినగర్: వడ్డేపల్లి మున్సిపాలిటీ, ఎంవీ ఫౌండేషన్, బీఎస్పీ, టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో సావిత్రీబాయి జయంతిని జరుపుకున్నారు.

అలంపూర్: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం, కేవీపీఎస్ ఆధ్వర్యంలో, కర్నూల్‌లోని మాజీ ఎమ్మెల్యే చల్లా వెంకట్రామిరెడ్డి నివాసంలో సావిత్రీబాయికి నివాళులర్పించారు.

కేటీదొడ్డి: మండల పరిధిలోని నందిన్నె రాఘవేంద్ర పాఠశాలలో సావిత్రీ బాయి పూలే జయంతిని నిర్వహించారు.

రాజోళి: మండలంలోని తూర్పు గార్లపాడులో సావిత్రీబాయికి నివాళులర్పించారు.

గట్టు: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నివాళులర్పించారు.

మానవపాడు: మండల కేంద్రంలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని జరుపుకున్నారు.

గద్వాల అర్బన్: ప్రియదర్శిని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ప్రగతి హైస్కూల్, పీడీఎస్‌యూ, ఐఎఫ్‌టీయూ నాయకులు సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



గద్వాల ప్రగతి హైస్కూల్‌లో సావిత్రీబాయికి నివాళులర్పిస్తున్న విద్యార్థులు

సాంకేతికత అందిపుచ్చుకోవాలి



గట్టులో బోధన ఉపకరణాల మేళాను తిలకిస్తున్న ఎంపీపీ విజయ్‌కుమార్



అలంపూర్‌లో టీఎల్ఎం మేళా ప్రదర్శనను పరిశీలిస్తున్న ఎంఈఓ అశోక్‌కుమార్

గట్టు: తరగతి గదుల్లో బోధించే విషయంలో ఉపాధ్యాయులు సాంకేతికత అందిపుచ్చుకుని విద్యార్థులు సులభంగా అర్థం చేసుకునే విధంగా బోధన, బోధన పరికరాలు ఉండాలని ఎంపీపీ విజయ్‌కుమార్ కోరారు. మంగళవారం చాగదోన ఉన్నత పాఠశాల ఆవరణలో మండల స్థాయి బోధన సామగ్రి మేళాను నిర్వహించారు. ఎంఈఓ కొండారెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఇమాంసాబ్, నోడల్ అధికారి నర్సింహులు పాల్గొన్నారు.

అయిజ: పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో మండల స్థాయి టీఎల్ఎం మేళాను మండల నోడల్ ఆఫీసర్ శివశంకర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంఈఓ నరసింహ, హెచ్‌ఎంలు శేషఫణిశర్మ, కర్రెప్ప, రవి, బసన్న, గజరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అలంపూర్: పట్టణంలోని ఎమ్మార్సీ భవనంలో టీఎల్ఎం మేళాను ఎంఈఓ అశోక్ కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ మనోరమలు ప్రారంభించారు. అలంపూర్, క్యాతూర్ స్కూల్ కాంప్లెక్స్ పాఠశాలల టీఎల్ఎం సామగ్రితో పాల్గొని ప్రదర్శించారు. అలంపూర్ చౌరస్తాలోని విశ్వశాంతి డిగ్రీ కళాశాలలో ఉండవెల్లి మండలంలోని స్కూల్ కాంప్లెక్స్ పాఠశాలలకు టీఎల్ఎం మేళాను నిర్వహించారు. కార్యక్రమంలో మండల నోడల్ అధికారి బాలజీకృష్ణ కుమార్, శ్రీనివాసులు, మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

కేటీదొడ్డి: మండలంలోని నందిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి సురేష్ ఆధ్వర్యంలోని ఏర్పాటు చేసిన బోధన అభ్యసన సామగ్రి మేళాను ఎంపీపీ మనోరమ, జెడ్పీటీసీ రాజశేఖర్ ప్రారంభించారు. మేళాలో వివిధ పాఠశాలల నుంచి 31 ప్రదర్శనలు సబ్జెక్టుల వారిగా ప్రదర్శించారు. మండల నోడల్ అధికారి మహేష్, హెచ్‌ఎం శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

ధరూరు: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపీపీ నజీమున్నీసా బేగం, సర్పంచు పద్మమ్మలు టీఎల్ఎం మేళా ప్రారంభించారు. నోడల్ అధికారి నరేష్, ఎంఈఓ సురేష్, ఎంపీటీసీ దౌలన్న, ధరూరు, హెచ్‌ఎం ప్రతాప్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ధరూరులో ఎంపికైన ఉపాధ్యాయులు

సమాజ హితమే అభిమతం



కుమారుడికి కేక్ తినిపిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ అబ్రహం

అలంపూర్: సమాజ హితమే తన అభిమతమని ఎమ్మెల్యే డాక్టర్ వీఎం అబ్రహం అన్నారు. మంగళవారం చౌరస్తాలోని క్యాంపు కార్యాలయంలో అజయ్ సేవా దళం ఆధ్వర్యంలో బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు, ఎమ్మెల్యే తనయుడు డాక్టర్ అజయ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై తనయుడు అజయ్‌తో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మనోరమ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు కొత్త దుస్తులను పంపిణీ చేశారు. ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న వారికి, బాలింతలకు పండ్లు, బ్రెడ్‌లను అందజేశారు. వివిధ మండలాల్లో అన్నదానం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సేవా దృక్పథం అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శాంతినగర్: బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు డాక్టర్ అజయ్ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. వడ్డేపల్లి మున్సిపల్ కార్యాలయ ఆవరణలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. అనంతరం మున్సిపల్ కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్డీఎస్ మాజీ చైర్మన్ సీతారామిరెడ్డి, జెడ్పీటీసీ కాశపోగు రాజు, మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ రవి రెడ్డి, సర్పంచ్‌లు ఆంజనేయులు, తిమ్మప్పలు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే బీజేపీ ధ్యేయం

గట్టు: పేదల సంక్షేమమే బీజేపీ ధ్యేయమని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాంచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని మిట్టదొడ్డిలో ఆయన పర్యటించారు. శక్తి కేంద్రం ఇన్‌చార్జ్ నర్సింహులు, ప్రధాన కార్యదర్శి నాగరాజు ఆధ్వర్యంలో బూత్ కమిటీ, మండల కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాంచంద్రారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి కార్యకర్త ప్రజలకు వివరించాలని కోరారు. కార్యకర్తలు చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతోనే రాష్ట్రంలో వైకుంఠధామాలు, రైతు వేదికలు, గ్రామాల్లో సీసీ రోడ్లు, హరితహారం పనులు చేపడుతున్నారని పేర్కొన్నారు. రైతులకు ఏటా రూ.6 వేలు పీఎం కిసాన్ పథకం ద్వారా జమ అవుతున్నాయన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బల్గెర శివారెడ్డి, నాయకులు నాగరాజుశెట్టి, తిమ్మప్ప,రాజు, ఎర్రన్న, నర్సింహులు, సత్యనారాయణగౌడు, వెంకట్‌రాములు, నర్సింహులు, పరమేష్, వీరన్న, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌పాం సాగుతో లాభాలు



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఆశిరెడ్డి

అమరచింత: రైతులు సంప్రదాయ సాగు వదిలి ఆయిల్‌పాం సాగు చేస్తే అధిక లాభాలు సాధించొచ్చని రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు చుక్క ఆశిరెడ్డి అన్నారు. మండలంలోని నందిమళ్లలోని రైతువేదికలో నిర్వహించిన రైతు క్లస్టర్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జూరాల ఎడమ కాల్వ పరిధిలో సాగునీటి సౌలభ్యం అధికంగా ఉందని, రైతులు వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్‌పాం తోటలను సాగు చేయాలని సూచించారు. ప్రభుత్వం ఆయిల్‌పాం సాగు కోసం ఎస్సీ, ఎస్టీ రైతులకు వందశాతం, బీసీ రైతులకు 90 శాతం సబ్సిడీలతో డ్రిప్ పరికరాలను అందిస్తుందన్నారు. కార్యక్రమంలో ఏఈఓ మల్లేష్, సర్పంచ్ సర్వారెడ్డి, లక్ష్మారెడ్డి, కుర్మన్న తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కులపై అవగాహన

పెబ్బేరు: మండలంలోని కంచిరావుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలబాలికల హక్కులపై మంగళవారం చైల్డ్ లైన్ ఎస్ఐ స్వాతి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోకిరీలు బాలికలపై ఈవ్‌టీజింగ్ చేస్తే వెంటనే షీ టీమ్ సిబ్బందికి సమాచారం ఇవ్వాలని, పోలీసులకు, డయల్ 100కు చేయాలని, అకౌంట్ల మోసాలపై విద్యార్థులకు అగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్ఐ రామస్వామి, రాధ పాల్గొన్నారు.